క్రీడలతో మానసికోల్లాసం

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 4 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. రగ్బీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బీబీనగరం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండలంలోని కాచారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన 6వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశలోనే క్రీడల్లో మక్కువ చూపాలన్నారు. క్రీడల్లో పాల్గొంటే మానసిక ఉల్లాసం తోపాటు ఆరోగ్యకరమైన జీవనం సాధించవచ్చని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో 30 జిల్లాలకు చెందిన 850 మంది బాలబాలికలు పాల్గొన్నారని లక్ష్మణ్ తెలిపారు. బాలుర విభాగంలో జనగాం జిల్లా జట్టు విజేతగా, రంగారెడ్డి జట్టు రన్నరప్‌గా నిలిచాయి. మహబూబ్ నగర్ జిల్లా జట్టు తృతీయ బహుమతి గెలుచుకుంది. బాలికల విభాగంలో మహబూబ్‌నగర్ ప్రథమ, సంగారెడ్డి ద్వితీయ, యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు తృతీయ బహుమతులు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజయ, కేసరి యూత్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ స్టాలిన్‌బాబు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు దశరథరెడ్డి, జోసెఫ్, రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్నం గణేశ్, రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి మంగళపల్లి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు అయిత శ్రీకాంత్, వీరేందర్ పాల్గొన్నారు.

క్రీడా వసతుల ఏర్పాటుకు కృషి చేస్తా

● స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ క్రీడాకారుల ఎంపిక పోటీల ప్రారంభంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 4 : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా కేంద్రంలో క్రీడా వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 10న జరుగనున్న తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించిందన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. అండర్-08, 10, 12, 14, 16 సంవత్సరాల బాలబాలికలకు వేర్వేరుగా 60మీ, 100, 300, 400, 600, 2000 మీటర్లు, లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగాల్లో పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గోనూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాటూరి వినోద్, సంయుక్త కార్యదర్శులు ఆంబోజు అనిల్‌కుమార్, ఎర్ర యాదగిరి, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, సునీల్, మల్లేశ్, సతీశ్, కుమార్, పీఈటీలు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బాలుర విభాగంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

అండర్-08లో 50 మీటర్ల విభాగంలో శ్రీరామ్ సూర్యతేజ, మర్రి చర్విక్, దయ్యాల నితేశ్, 300మీ.లో రేగు అఖిల్, లావుడియా చరణ్, లోకేశ్, అండర్-10లో 100మీ. విభాగంలో ధీరావత్ శ్రీరామ్, రౌతుల గుణ శంకర్‌రావు, గుగులోతు హర్షత్, 300 మీ.లో దండెబోయిన రాకేశ్, భవానీతేజ, ధీరావత్ సాయినాథ్, లాంగ్‌జంప్‌లో దండబోయిన రాకేశ్, కొల్లు సాయికుమార్, జశ్వంత్ ప్రతిభ కనబరిచారు. అండర్-12లో 100 మీటర్ల విభాగంలో దయానమోని జశ్వంత్, ఆకుల అనిరుద్, బిల్ల లోకేశ్, 400 మీ.లో బి.లోకేశ్, అనిరుద్, సాయి, 600 మీ.లో గౌస్‌కొండ ఈశ్వర్, దూసరి సాయితేజ, గుండెబోయిన వర్షిత్, లాంగ్‌జంప్‌లో జరపాల విశాల్, దోసకాయల సర్వజ్ఞ, రామిడి విష్ణువర్ధన్‌రెడ్డి, అండర్ -14లో 100మీటర్ల విభాగంలో కస్తుల విజ్ఞాన్, మంద లక్ష్మణ్, బొడ్డుపల్లి హరిదీప్, 400 మీ.లో మడికొండ గణేశ్, కస్తుల విజ్ఞాన్, పవన్‌కళ్యాణ్, అండర్-16లో 100 మీటర్ల విభాగంలో మొగ్గు ప్రవీణ్, బానోత్ విశాల్, గురజాల దీక్షిత్, 400 మీ.లో బానోతు విశాల్, దీక్షిత్‌రెడ్డి, శ్రీరామ్ నవీన్, 600 మీ.లో బోయ రవికుమార్, అండం సంజ య్‌రెడ్డి, దీక్షిత్ ప్రతిభ కనబరిచారు.

బాలికల విభాగంలో..

అండర్-08 విభాగంలో 50 మీటర్లలో వడ్డే స్వినికబ్, ధీరావత్ ఆనంది, పెగ్గేపురం మాన్విక, 300మీ.లో ఎడబోయిన నవ్యశ్రీ, బంధనాదం ఎలిసా గ్రేస్, పసల అవంతిక, అండర్ – 10లో 100 మీటర్లలో గుగులోతు వర్షిత, చిందింటి జశ్విత, ఎండీ ముంతాజ్, 300మీ.లో వంగూరి శృతి, సి.జశ్విత, గుగులోతు వర్షిత, అండర్-12లో 100 మీ.లో మునుకుంట్ల ఇందుప్రియ, నాగబండి అక్షిత, పుల్లూరి సాత్విక, 400మీ.లో ఎ.తన్వి, రిత్విక, ఉదయశ్రీ ఉన్నారు. 600మీ.లో అంకర్ల తన్వి, మేకల సంగీత, అండే గగన ఉన్నారు. అండర్-14లో 100 మీటర్లలో పసల అశ్విత, కొత్తపల్లి అర్చన, చుక్క అలేఖ్య, అండర్ - 16లో 100 మీటర్లలో వాంకుడోతు వెన్నెల, వీర సంజన, అల్లం మేరీఅశ్విత, 600మీ.లో వాంకుడోతు వెన్నెల, ఎర్ర సంజన, గుగ్గిళ్ల గ్రీష్మ ప్రతిభ కనబరిచారు.

నేడు బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 4 : పార్లమెంటు ఎన్నికల సన్నాహకంలో భాగంగా యాదగిరిగుట్టలో సోమవారం బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గుండ్లపల్లిలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్యగౌడ్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్ పాల్గొంటారని వివరించారు. భువనగిరి ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా చేపట్టాల్సిన కార్యాచరణను వివరించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ మండలాధ్యక్షులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు హాజరు కావాలని కోరారు.

ప్రమాదంలో వృద్ధురాలి మృతి

గుండాల, ఫిబ్రవరి 4 : మండలంలోని సీతారాంపురం గ్రామంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి వృద్ధురాలు మృతిచెందింది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గ్రామ వీధిలో ఆదివారం ట్రాక్టర్ రివర్స్ తీస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన కూరపాటి జానకమ్మ (60) చూసుకోకుండా ట్రాక్టర్‌కు తగిలి తీవ్రగాయాలై మృతిచెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఇంద్రపల్లి ప్రకాశ్ తెలిపారు.

మాజీ సర్పంచుల కుటుంబాలకు పరామర్శ

మాజీ సర్పంచ్ మాధవి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి

గుండాల/ తుర్కపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని సీతారాంపురం గ్రామ మాజీ సర్పంచ్ మలిపెద్ది మాధవి మామ ప్రభాకర్ రెడ్డి ఇటీవల మరణించగా.. ఆమె కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. తుర్కపల్లి మండలంలోని రుస్తాపురం తాజా మాజీ సర్పంచ్ వంకరి లావణ్య అత్త అండమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో జడ్పీటీసీ గడ్డమీది పాండరి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

12నుంచి మార్కండేశ్వర బ్రహ్మోత్సవాలు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 4 : పట్టణంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 12 నుంచి 19 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు కోరారు. ఆలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాల కరపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12న మార్కండేయ మహర్షి జన్మదినోత్సవం, లక్ష పుష్పార్చన, పవిత్రోత్సవాలు ప్రారంభం, 13న విఘ్నేశ్వరస్వామి పూజ, ధ్వజారోహణం, 14న శివ పంచాయితీని యజ్ఞం, సీతారామచంద్రస్వామి కల్యాణం, 15న లక్ష బిల్వార్చన, 16న లక్ష గాయత్రీ మహాయజ్ఞం, భద్రావతి భావనారుషి కల్యాణం, 17న పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, 18న శతఘటాభిషేకం, 19న రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ కోశాధికారి మంగళపల్లి రాజారమేశ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గాలకు సన్మానం

భూదాన్ పోచంపల్లి : ధర్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సామ రవీందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులను సన్మానించి మెమెంటో అందజేస్తున్న ఎంపీటీసీ బత్తుల మాధవి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సామ రవీందర్‌రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులను ఆదివారం గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి అందరూ సహకరించారని, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పరమేశ్, మాజీ ఉప సర్పంచ్ సుర్వి కాటంరాజుగౌడ్, మాజీ వార్డు సభ్యులు సుర్వి భిక్షపతిగౌడ్, కళ్లెం రేణుక, బల్గూరి సత్తిరెడ్డి, కాటేపల్లి పుష్పలత, బిజిలి లక్ష్మమ్మ, ఎడ్ల కృష్ణ, ఎడ్ల లక్ష్మమ్మ, కో ఆప్షన్ నెంబర్లు వరకాంతం నర్సిరెడ్డి, ఎడ్ల చంద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

ముశిపట్ల పంచాయతీ పాలకవర్గానికి..

మోత్కూరు : ముశిపట్ల గ్రామ సర్పంచ్ పైళ్ల విజయానర్సిరెడ్డి, పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ముగియడంతో గ్రామస్తులు ఆదివారం సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కెమిడి మల్లేశ్, వార్డు సభ్యులు కొల్లు సునీత, గోశెట్టి పావని, బుషిపాక శ్రీను, కొల్లూరి జ్యోతి, మొయినొద్దీన్, శాగంటి లత, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : కొరటికల్ గ్రామపంచాయతీ కార్యాయలంలో సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, వార్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ ఉప సర్పంచ్ చిర్రబోయిన స్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పీఈటీల అప్‌గ్రేడేషన్ చేపట్టాలి

● పేట టీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తిగౌడ్

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 4 : పీఈటీల అప్‌గ్రేడేషన్ చేపట్టి ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలని ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోషియేషన్ (పేట - టీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రం భవనంలో ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే అర్హులైన పీఈటీలను జూనియర్ కళాశాలల పీడీలుగా పదోన్నతులు కల్పించాలన్నారు. జీఓ నంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని కోరారు. కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సుమారు 1500 పీఈటీ పోస్టులను మంజూరు చేసి మెగా డీఎస్సీలో భర్తీ చేయాలన్నారు. స్కూల్ గేమ్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సమావేశం నిర్వహించి, 50 శాతం నిధులను ముందస్తుగా విడుదల చేయాలని కోరారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో సంఘం సభ్యత్వాలు పూర్తి చేసి ఎన్నికలను నిర్వహించాలని తీర్మానించినట్లు వెల్లడించారు. సమావేశంలో పేట - టీఎస్ రాష్ట్ర ప్రధాన గౌరవాధ్యక్షుడు సోమేశ్వర్‌రావు, పీఈటీ కొరటికంటి వినోద్‌కుమార్, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పేట టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి

బస్వాపురంలో బెల్టు షాపుల తొలగింపునకు తీర్మానం

బస్వాపురంలో తీర్మానం చేస్తున్న యువజన సంఘాల నాయకులు

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 4 : మండలంలోని బస్వాపురం గ్రామంలో నిర్వహిస్తున్న బెల్టు షాపులను తక్షణమే స్వచ్ఛందంగా తొలగించాలని గ్రామ యువజన సంఘాల నాయకులు ఆదివారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు గ్రామంలోని ఫంక్షన్‌హాల్‌లో యువజన సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి బెల్టు షాపులను తొలగించాలని సూచించారు. బెల్టు షాపుల మూలంగా యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని, సంసారాలు ఛిద్రమవుతున్నాయని అన్నారు. బెల్టు షాపులను నిర్వాహకులు స్వచ్ఛందంగా తొలగించకపోతే సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

వారంలోపు గ్రామంలో పూర్తిస్థాయిలో బెల్టుషాపులను తొలగించాలని సూచించారు. సమావేశంలో యువజన సంఘాల నాయకులు ఉడుత రాములు, మచ్చ మధు, వెంకటనర్సయ్య, పాండు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాలకృష్ణారెడ్డి

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 4 : ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కాలేజీ పూర్వ విద్యార్థులు సహకరించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాల ఆవరణలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడహక్ కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ అభివృద్ధికి భవిష్యత్ కార్యాచరణ చేపట్టాలన్నారు. అనంతరం అడహక్ కమిటీని నియమించారు. కన్వీనర్‌గా జిట్టా బాలకృష్ణారెడ్డి, కో కన్వీనర్లుగా అతికం లక్ష్మీనారాయణ, కొల్పుల వివేకానంద, గోమారి సుధాకర్‌రెడ్డి, సభ్యులుగా పూస శ్రీనివాస్, షేక్ హమీద్ పాషా, సాదు విజయ్‌కుమార్, జిట్టా భాస్కర్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్, మాటూరి బాలేశ్వర్, పెంట నర్సింహ, మద్ది వెంకటనర్సింహారెడ్డి, ఏశాల అశోక్, ప్రత్యేక ఆహ్వానితులుగా కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డిని నియమించారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 4 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేయాలని మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి అన్నారు. మండలంలోని కొలనుపాకలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబంధు ఇవ్వాలని అడిగినందుకు చెప్పుతో కొడుతామని ఓ మంత్రి అనడం సిగ్గుచేటన్నారు. మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.10వేల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మామిడాల నర్సింహులు, అంజయ్య, వీరస్వామిగౌడ్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

బొమ్మలరామారం, ఫిబ్రవరి 4 : క్రీడలతో యువకుల్లో స్నేహభావం పెరుగుతుందని యావాపూర్ మాజీ సర్పంచ్ ధీరావత్ అరుణాశ్రీనివాస్ అన్నారు. గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. విజేతలకు మొదటి బహుమతిగా రూ.25వేల నగదు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పల్లెపాటి గిరిసంపూర్ణ, నిర్వాహకులు మాడావత్ పరమేశ్ పాల్గొన్నారు.

కుల వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకోవాలి

రజక వృత్తిదారుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పీఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్యాంసుందర్‌రావు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 4 : కుల వృత్తుల్లో నైపుణ్యం పెంపొందించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని పీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ నాయకుడు పీవీ శ్యాంసుందర్ రావు అన్నారు. పట్టణంలోని రజక వాడలో ఆదివారం జరిగిన రజక వృత్తిదారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర లోన్లు, ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రజక సంఘం భవన నిర్మాణానికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతం శెట్టి రవీందర్, నర్ల నర్సింగ్‌రావు, శివకుమార్, కృష్ణ, రామకృష్ణ, శంకర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశానికి తరలిరావాలి



ఆత్మకూరు(ఎం) సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 4 : యాదగిరిగుట్టలో సోమవారం జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు తరలి రావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు హాజరు కావాలన్నారు. సమావేశంలో పార్టీ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు ఉప్పలయ్య, ఇంద్రారెడ్డి, భిక్షపతి, దశరథ గౌడ్ పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

బొమ్మలరామారం, ఫిబ్రవరి 4 : త్వరలో జరుగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు ధీరావత్ బాల్‌సింగ్ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సాయికుమార్, యూత్ అధ్యక్షుడు పరశురాం, సురేశ్‌నాయక్, నరేశ్ పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

● తాసీల్దార్ వీరాబాయి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 4 : నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కోసం పట్టభద్రులు దరఖాస్తులు చేసుకోవాలని తాసీల్దార్ వీరాబాయి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసినవారు, కొత్తవారు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. 2020కి ముందు డిగ్రీ పట్టా పొందిన వారు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను తాసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 6వ తేదీలోపు అందజేయాలని పేర్కొన్నారు.

పారదర్శక పాలనతోనే మంచి గుర్తింపు

● మదర్ డెయిరీ డైరెక్టర్ రాంరెడ్డి

రాజాపేట, ఫిబ్రవరి 4 : పారదర్శక పాలన అందిస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని జాల గ్రామంలో సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు, వార్డు సభ్యులను ఆదివారం సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల సమష్టి కృషితో జాల గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయి అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్తారి, నాయకులు కాయితి బాల్‌రెడ్డి, కొన్యాల నర్సింహారెడ్డి, రాజ్‌సింగ్, పరమేశ్వర్‌రెడ్డి, రమేశ్, ప్రవణ్‌కుమార్, బాల కనకయ్య, వెంకటయ్య, గణేశ్, కనకయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 4 : మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన వీర మల్ల సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఆ పార్టీ నాయకుడు నలపరాజు స్వామి రూ.10 వేలు, వేనుముల శంకర్‌రెడ్డి 50 కిలోల బియ్యం అందజేశారు. అల్లందేవి చెరువు గ్రామానికి చెందిన వంటల లక్ష్మమ్మ మృతి చెందగా ఆమె కుటుంబానికి బీజేపీ నాయకుడు సుర్వి రాజు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఆత్మకూరు(ఎం) : అనారోగ్యంతో ఆదివారం మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన లోడి సోమయ్య కుటుంబానికి కేహెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి సమకూర్చిన రూ.10వేలను ఎంపీటీసీ యాస కవిత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు యాస ఇంద్రారెడ్డి అందజేశారు.

రామన్నపేట : గుండెపోటుతో మృతిచెందిన ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నాగు నవీన్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు పూస బాలకిషన్ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్‌కు సన్మానం

సుమన్ కళ్యాణ్‌ను సన్మానిస్తున్న వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు

చౌటుప్పల్, ఫిబ్రవరి 4 : జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పొందిన పట్టణ కేంద్రానికి చెందిన జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్‌ను విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో చిరందాసు ధనుంజయ్య, మండలోజు సుభాశ్‌చంద్రాచారి, హనుమంత్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజాపేట : ఉపాధ్యాయులతో 2003-04 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

గుండాల : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాజాపేట, ఫిబ్రవరి 4 : మండలంలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆ